క్లుప్తంగా

'మధ్యాహ్న' సమస్యలు పరిష్కరించాలి

ఖలీల్‌వాడి : మధ్యాహ్న భోజన ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చక్రపాణి, అధ్యక్షురాలు సాయమ్మ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. 8 రోజులుగా కార్మికుల సమస్యలపై సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు నాగలక్ష్మి, పెద్దమ్మ, సాయమ్మ ,లక్ష్మీబాయి, గంగామణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త రైల్వేకమాన్ ఓవర్ బ్రిడ్జి పైకప్పు లీకేజీ



నిజామాబాద్‌నాగారం : నగరంలో కొత్త రైల్వేకమాన్ ఓవర్ బ్రిడ్జి లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో రైల్వే వంతెన కిందినుంచి వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా ఉన్నతా, రైల్వే అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పర్యావరణవేత్త డాక్టర్ సుధీర్‌సింగ్ సోమవారం ప్రకటనలో తెలిపారు.

సీఐపై చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి : వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలవడానికి వెళ్లిన మధ్యాహ్న భోజన కార్మికులను నెట్టేసిన సీఐపై చట్టరీత్యా చర్యలు తీసుకోని, అరెస్టు చేసిన మధ్యాహ్న భోజన కార్మికులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు.

21న కలెక్టరేట్ ముట్టడి

ఇందల్వాయి : ఈనెల 21వ తేదీన తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఇందల్వాయి మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో కలిసి సోమవారం ఆమె ర్యాలీ నిర్వహించారు.

నగరంలో 'ఇంటింటికీ టీడీపీ'

ఖలీల్‌వాడి : కల్వకుంట్ల కబంధహస్తాల్లోనే తెలంగాణ రాష్ట్రం బంధి అయిందని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదాగౌడ్ అన్నారు. సోమవారం జిలా కేంద్రంలోని 11, 12 వార్డు డివిజన్‌లో స్థానిక టీడీపీ నేతల కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్, కల్లెడ గంగాధర్, శంకర్ ముదిరాజ్, లవంగా రాజు, అశోక్, హరీష్, రవికుమార్ పాటిల్ తదితరులున్నారు.

శివాలయాల్లో భక్తితో పూజలు



నిజామాబాద్ సిటీ : అషాఢమాసం సోమవారం అమావాస్య కావటంతో జిల్లాలో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జిల్లాలో ప్రముఖ శివాలయాలు శ్రీ నీలకంఠేశ్వర్ ఆలయం, శంభునిగుడి, మల్లారం లింగేశ్వర ఆలయం, నందిపేట్ కేదారేశ్వర ఆలయం, బోధన్ ఛక్రేశ్వర ఆలయాలు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. నగరంలోని శ్రీ నీలకంఠేశ్వర ఆలయానికి సోమవారం దాదాపు 20వేల మంది భక్తులు వచ్చి స్వామివారును దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. అలాగే మల్లారం గుట్టపై లింగేశ్వర ఆలయానికి చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులతో పాటు, నిజామాబాద్ నుంచి అధికసంఖ్యలో భక్తులు వెళ్లారు.

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

ఖలీల్‌వాడి : ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరలు పేదలు ఇబ్బందులుపడుతున్నారని ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం కూరగాయల మార్కెట్‌లో నిరసన చేపట్టారు. ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రజియా, లావణ్య తదితరులున్నారు.

దాశరథి విగ్రహం ఏర్పాటు చేయాలి



నిజామాబాద్ నాగారం : ప్రముఖ కవి దాశరథి జయంతి సందర్భంగా నగరంలో నగరం నడిబొడ్డున విగ్రహం ఏర్పాటు చేయాలని తెరవే(తెలంగాణ రచయితల వేదిక) జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. సోమవారం వినాయక్‌నగర్ సంఘం కార్యాలయంలో సమావేశంలో జరిగింది. ప్రేమ్‌లాల్ మాట్లాడుతూ దాశరథి జయంతి సందర్భంగా ఆయనకు నివాళుర్పించడానికి కవులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవన్నారు.

హమ్మయ్య.. రోడ్డేశారు

- తీరిన మహాలక్ష్మినగర్-2 కాలనీవాసుల కష్టాలు
- రోడ్డుకు ఇరువైపులా మొరం వేయాలని విన్నపాలు



మహాలక్ష్మినగర్-2లో కొత్తగా వేసిన రోడ్డు

నిజామాబాద్ సిటీ : నగరంలోని మహాలక్ష్మినగర్ కాలనీ-2 నాల్గోటౌన్ మార్గం ప్రజల కష్టాలు ఎట్టకేలకు తీరాయి. ఎన్నోఏళ్లుగా కాలనీలో రోడ్డు వేయకపోవటంతో వర్షాకాలంలో రోడ్డు బురదమయంగాను, చలికాలం, ఎండాకాలంలో దుమ్ము, దూళితో కాలనీవాసుల అష్టకష్టాలు పడ్డారు. కొత్తగా రోడ్డు వేయాలని కాలనీ పర్యటనకు వచ్చే ప్రజాప్రతినిధులు, అధికారుల వద్ద మొర పెట్టుకున్నా గతంలో ఫలితం లేకుండా పోయింది. నాల్గోటౌన్ పక్కన ఉన్న ఈవీఎం మిషన్లు భద్రపర్చిన గోదాంలకు ఇటీవల అధికారుల రాకపోకలు ఎక్కువయ్యాయి. మరి కొద్ది నెలల్లో ఎన్నికలు రానున్న దృష్ట్యా ఈవీఎం మిషన్లను తనిఖీలు చేసేందుకు అధికారులు గోదాంను సందర్శిస్తున్నారు. దాంతో బస్వాగార్డెన్ పక్క నుంచి ఈవీఎం గోదాం వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో అధికారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాంతో మున్సిపల్ అధికారులు యుద్ధప్రతిపాదికన బస్వాగార్డెన్ నుంచి ఈవీఎం గోదాం వరకు బీటీరోడ్డును వేశారు. ఈవీఎం పుణ్యమానంటూ నాల్గోటౌన్ మార్గంలో బీటీరోడ్డు వేయటంతో ఈ కాలనీల ప్రజల కష్టాలు దూరమయ్యాయి. రోడ్డు అద్దంలా మారటంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ, కురుస్తున్న వర్షాలకు రోడ్డుకు ఇరువైపులా బీటీ రోడ్డు కూలిపోతోంది. వెంటనే మొరం వేసి రోడ్డు చెడిపోకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సంతోషంగా ఉంది



కొద్ది సంవత్సరాలుగా నాల్గోటౌన్ మార్గం పూర్తిగా అధ్వన్నంగా మారింది. దీనిపై వాహనాల రాకపోకలు సాగించేవారు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. వర్షాకాలంలో రోడ్డు మొత్తం బురదగా మారి ఎంతోమంది జారిపడ్డారు. ఈవీఎం పుణ్యమా అంటూ ఈ మార్గంలో బీటీరోడ్డు వేయటంతో కష్టాలు దూరం కావటం సంతోషంగా ఉంది.

– మల్లేశ్, మహాలక్ష్మి నగర్ కాలనీ-2 అధ్యక్షుడు

ఇరుపక్కలా మొరం వేయాలి



నాల్గోటౌన్ వెళ్లేమార్గంలో అనేక ఏళ్ల తర్వాత బీటీరోడ్డు వేశారు. కానీ రోడ్డుకు రెండు వైపులా మొరం వేయకపోవటంతో బీటీరోడ్డు మెటీరియల్ అంతగా జారిపోతోంది. రోడ్డు వర్షాలు కురియకముందు వేసి ఉంటే గట్టిగా ఉండేది. ఇప్పుడు రోడ్డుపై కురిసిన వర్షం నీటితో రోడ్డు ఎన్నిరోజులు ఉంటుందో చూడాలి.

– నందకిషోర్, కాలనీవాసి

కలిసికట్టుగా పని చేద్దాం

- టిఫిన్ బైఠక్‌లో బీజేపీ నేతల పిలుపు



కార్యకర్తలతో టిఫిన్ చేస్తున్న యెండల, ధన్‌పాల్

సుభాష్‌నగర్: బీజేపీ కార్యకర్తలందరం పాత, కొత్త బేధం లేకుండా పార్టీ కోసం కలిసికట్టుగా పని చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బీజేపీ ఆధ్వర్యంలో టిఫిక్ బైఠక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మోదీ నాయకత్వాన్ని బలపర్చి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను బూత్‌స్థాయి వరకు తీసుకెళ్లాలని సూచించారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అవినీతి ఆరోపణలను కార్యకర్తలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఖండించాలని తెలిపారు. బీజేపీ ఎలాంటి గ్రూపులు లేవని, అందరం కలిసికట్టుగా ఉన్నామని ప్రకటించారు. ప్రతిఒక్కరూ పార్టీ కోసం పని చేస్తున్నారని, నగరంలో అభివృద్ధి పనులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లపై త్వరలోనే పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమౌతున్నామని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్జేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలమైన తామందరిపై ఉందని, కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, పంచరెడ్డి లింగం, భరత్ భూషణ్, నారాయణ యాదవ్, స్వామి యాదవ్, నాగోల్ల లక్ష్మీనారాయణ, వినోద్‌రెడ్డి, పుట్ట వీరేందర్, సుక్క మధు, పంచరెడ్డి లావణ్య, మమతా ప్రభాకర్, మాస్టర్ శంకర్, పంచరెడ్డి శ్రీధర్, శివప్రసాద్, నాగరాజు, శ్రీనివాస్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ మాత్రలు వేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయాలని మండల వైద్యాధికారి వెంకటేష్ సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, సూపర్‌వైజర్లకు అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. 20వ తేదీన అందుబాటులో లేని వారికి 27వ తేదీన వేయాలన్నారు. ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్‌లో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీహెచ్‌ఓ భూలక్ష్మీ, సూపర్‌వైజర్లు రమేష్, గంగాధర్, గోదావరి, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో అన్నదానం

సుభాష్‌నగర్ : నగరంలోని సిర్నాపల్లి గండి మైసమ్మ ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం అన్నదానం ఏర్పాటుచేశారు. ధర్మపురి వసంత సురేందర్ దంపతులు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల రాంచందర్, సభ్యులు బాల్‌రెడ్డి, గంగారెడ్డి, గిరిబాబు, కృష్ణ తదితరులున్నారు.

మానవతసదన్‌ను సందర్శించిన ఎస్ఈ



డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవతసదన్‌ను సోమవారం నిజామాబాద్ ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ ఆయన సతీమణి సువర్ణ, కుటుంబసభ్యులు సందర్శించారు. సదన్ విద్యార్థులతో రెండు గంటల పాటు ముచ్చటించారు. పిల్లలకు దుప్పట్లు, రాతపుస్తకాలు, పెన్నులు, అరటిపండ్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కుటుంబసభ్యులు మౌనిక, రుషిక, విష్ణుతేజ, వేదవ్యాస్, డిచ్‌పల్లి ఏఈ సాయిలు, సదన్ కేర్‌టేకర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సమ్మె చేస్తున్నా పట్టింపు లేదా..?



ఖలీల్‌వాడి : జిల్లాలో 12 రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. సోమవారం సీఐటీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో ధర్నాచౌక్ వద్ద పంచాయతీ సిబ్బంది సమ్మెకు మద్దతుగా రాస్తారోకో నిర్వహించి నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.

సమాచారం..

నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

సిరికొండ : జీపీ కార్మికులను పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని మంగళవారం ముట్టడించనున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన సోమవారం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రాజలింగం, రాజవ్వ, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వర్ణామృత ప్రాశన పంపిణీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలో నర్సింగ్‌పల్లిలో ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో మంగళవారం స్వర్ణామృత ప్రాశన మందును పంపిణీ చేస్తున్నట్లు మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 0 నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు దివ్యౌషధాన్ని ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు పంపిణీ చేస్తామన్నారు.

20న పెన్షనర్ల ధర్నాను సక్సెస్ చేయాలి

నిజామాబాద్‌నాగారం : జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 20న జరిగే ధర్నాకు పెన్షనర్లను అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ తూపురాణి సీతారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్లు చెల్లించాలని, అన్ని కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్సలు, వైద్యం అమలు చేయాలని, గరిష్ట పరిమితి ఎత్తివేయాలన్నారు.

అభినందన సభకు తరలిరావాలి

డిచ్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారి సొంతగ్రామం సిరికొండ మండలం రావుట్లకు విచ్చేస్తున్న సందర్భంగా గ్రామాభివృద్ధికమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభినందన సభను సక్సెస్ చేయాలని బహుజన విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు యాట ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కె.సురేశ్ కోరారు.

24న చలో కలెక్టరేట్



ఖలీల్‌వాడి : ప్రజాసమస్యల పరిష్కారానికి 24న ఛలో కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా పాల్గొని విజయవంతం చేయాలని బీఎల్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బని లత, జిల్లా కన్వీనర్ కె. మధు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని బీఎల్పీ కార్యాలయంలో ప్రజా సమస్యలపై రూపొందించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు. జిల్లా నాయకులు దండు జ్యోతి, బ్రాహ్మణపల్లి జగదీష్, సుజాత ఉన్నారు.

రేవంత్‌రెడ్డి చంద్రబాబు ఏజెంట్

- రైతులకు క్షమాపణ చెప్పాలి
- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలుగుదేశం హయాంలో రైతులపై కాల్పులు జరిపించిన, వ్యవసాయ దండగ అన్న చంద్రబాబు ఏజెంట్ రేవంత్ రెడ్డి అని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. రైతులకు మూడు గంటల విద్యుత్ చాలన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం మోపాల్ రైతువేదిక వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రైతులు ప్రసంగించారు. మూడు గంటల విద్యుత్ సరఫరా విషయంలో రేవంత్‌రెడ్డి రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. చంద్రబాబు చెంచా అయిన రేవంత్.. ఆయన మార్గ నిర్దేశంలో నడుస్తున్నారని ఆరోపించారు.గత టీడీపీ, కాంగ్రెస్ హయాంలో రైతులు పడిన కష్టాలు వర్ణనాతీతమని, విద్యుత్ కోతలు, నాసీరకం విద్యుత్ సరఫరా, రాత్రింబవళ్లు పడిగాపులు, తదితర అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ వచ్చిన తర్వాత వ్యవసాయం పండుగగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఉనికి కోసం అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి దొంగ అని, అటువంటి వ్యక్తి కాంగ్రెస్‌కు అధ్యక్షుడు కావడం అంతకంటే దురదృష్టకరం ఇంకోటి లేదన్నారు. కులాల పేరుతో రేవంత్‌రెడ్డి.. మతం పేరుతో బీజేపీ నాయకులు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇటువంటి పథకాలు అమల్జేస్తున్నారా అని ప్రశ్నించారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్, రైతుబంధు అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, దీకొండ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మొచ్చ శ్రీనివాస్, గోర్కంటి లింగం, కన్నీరాం, ముత్యంరెడ్డి, మధుకర్‌రావు తదితరులున్నారు.

కాళేశ్వరం నీళ్ల పేరుతో మోసం చేస్తున్నారు

- రూరల్ బీజేపీ ఇన్‌చార్జి దినేశ్ కులాచారి



మెంట్రాజ్‌పల్లి పంప్‌హౌస్ పరిసరాలను పరిశీలిస్తున్న బీజేపీ రూరల్ ఇన్‌చార్జి దినేశ్

డిచ్‌పల్లి : కాళేశ్వరం నీళ్ల పేరుతో రూరల్ నియోజకవర్గం రైతులను ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మోసం చేస్తున్నారని బీజేపీ రూరల్ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దినేశ్ కులాచారి విమర్శించారు. సోమవారం డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి శివారులోని మంచిప్ప ప్రాజెక్టు ప్యాకేజీ 21 పంప్‌హౌజ్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జక్రాన్‌పల్లి మండలం చింతలూరు గ్రామంలో కాళేశ్వరం నీళ్ల పంటపొలాలకు పైప్‌లైన్‌ల ద్వారా ప్రారంభించిన విషయం తెలిసిందేనన్నారు. నీళ్లు ఇవ్వకుంటే రాజీనామా చేసి రైతుల పక్షాన పోరాటం చేస్తానని, ఎన్నికల్లో ఓట్లు అడగనని మాయమాటలు చెప్పిన ఎమ్మెల్యే వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముందుగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు పైప్‌లైన్ ద్వారా నీళ్లు ఇచ్చిన తర్వాతే ఇతర నియోజకవర్గాలకు నీళ్లు ఇవ్వాలన్నారు. డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, కేపీరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే..



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకూ వారికి అండగా ఉంటూ ఉద్యమిస్తామని సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు కటారి రాములు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ 12 రోజులుగా జీపీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు, పంచాయతీ కార్మికులు ధర్మానంద్, ఎం శ్రీనివాస్, శ్రీనివాస్, భూలక్ష్మి, సావిత్రి, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

ఖలీల్‌వాడి : నగరంలోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాగయ్య అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్సై నజీర్ తెలిపారు. 2021 జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లో చికిత్స పొందినట్లు చెప్పారు. సోమవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి బామర్ది సాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,200	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	56,425	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	80	110	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	15	30	బీట్‌రూట్	30	50
పాలకూర	30	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బేబీ-2023 (తెలుగు)-10.30,4.20 7.30,10.30; సామజవరగమన (తెలుగు)-1.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)- 10.25; బేబీ-2023(తెలుగు)-1.30; సామజవరగమన(తెలుగు)-4.35,7.40; రంగబలి(తెలుగు)-10.30
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.20,4.30; మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.25 7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బేబీ(తెలుగు)- 6.10 9.45; మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-2.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) - 11.55,7.00, 10.30; బేబీ(తెలుగు)-3.25
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.05, 6.55; ఇన్సిడియోస్(ఇంగ్లీష్)-1.30; రంగబలి(తెలుగు)-4.00; నాయకుడు(తెలుగు)-10.20
స్క్రీన్-4	బోగాన్(తెలుగు)-10.05; సామజవరగమన(తెలుగు)-1.05; నాయకుడు(తెలుగు)-4.05; రంగబలి(తెలుగు)- 6.20; భారతీయ ది(తెలుగు)-10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
లలితామహల్	నాయకుడు(తెలుగు)
విజయ్	బేబీ

సంక్షిప్తం

ఎస్సైలను సన్మానించిన సిబ్బంది



ఖలీల్‌వాడి : నగరంలోని రెండో టౌన్ ఎస్సై పూర్ణేశ్వర్, ఆరో టౌన్ ఎస్సై సాయికుమార్ గౌడ్, నాల్గో టౌన్ ఎస్సై సందీప్‌కు పోలీస్‌స్టేషన్ సిబ్బంది సన్మానం చేశారు. ఎస్సైలు మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో కేసులను చేధించినట్లు చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 47 మంది ఎస్సైలు బదిలీ అయ్యారు. ఎస్సైలు ఆదివారం రిలీవ్ అయ్యారు. వీరి స్థానంలో కొత్త ఎస్సైలు జాయిన్ కానున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ధర్పల్లి : తెలంగాణ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. సోమవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధర్పల్లి మండలానికి చెందిన పలువురికి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

ఎస్సీకుల సంఘాలకు ప్రొసీడింగ్‌ల అందజేత



జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలో ఎస్సీ మాల మాదిగ కుల సంఘాలకు రూ. 50 లక్షల ప్రొసిడింగ్ కాపీలను టీఎస్ ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. సోమవారం రూరల్ క్యాంప్ ఆఫీస్‌లో ఎస్సీ మాదిగ సంఘానికి రూ. 25 లక్షలు, మాల సంఘానికి రూ. 25 లక్షల ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న తదితరులున్నారు.

కొలిప్యాక్‌లో టిఫిన్ పే చర్చ కార్యక్రమం..

జక్రాన్‌పల్లి : మండలంలోని కొలిప్యాక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం టిఫిన్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కులాచారి దినేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి గద్దె భూమన్న, చాంద్ మియాబాగ్, సర్పంచ్ కిషన్ నాయక్, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ..



సిరికొండ : మండలంలోని దుప్య తాండకు చెందిన బాధితుడు విష్ణువర్ధన్ కుటుంబ సభ్యులకు రూ. 3.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం అందచేశారు. రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఆకుల తిరుమల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్, మహేందర్, రాములు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల నిరసన

ధర్పల్లి : సమస్యల పరిష్కారం కోసం జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ధర్పల్లి మండల కేంద్రంలో సోమవారం నాటికి 12వ రోజు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వారు వినపత్రం అందజేశారు.